# నాలుక

## The Tongue

**వాక్యభాగము:** యాకోబు 3:1-12.

**ఎ. ఉపోద్ఘాతము:**

మాటల ద్వారా సమాచారమును పంపుట అను అంశము యాకోబు 1:19, 26; 2:12లో పరిచయం చేయబడినది. ఈ పాఠము యొక్క వాక్య భాగములో సమాచారమును తెలుపుట యొక్క శక్తిని గూర్చి యాకోబు చాలా స్పష్టముగా చెప్పాడు. మన అంతరంగమునుండి బాహ్య వ్యక్తి యొక్క ఆధారముతో బయటి ప్రపంచమునకు మనము తెలుపు సమాచారమునకు సాదృశ్యముగా అతడు "నాలుక"ను ఉపయోగించినాడు (2 కొరింథీ. 4:16). దేవుడు మనలో సృజించిన సమాచార వ్యవస్థతో ప్రార్ధనలో మనము దేవుని స్తుతిస్తాము. "బోధకులుగా ఉండాలనుకొను" వారికి సమాచారమును తెలుపు సామర్ధ్యము దేవుని వరము (యాకోబు 3:1). బోధకుల అంశమునకు మరియు "ప్రజలందరు దేవుని స్వరూపములో చేయబడ్డారు," అను బయల్పాటునకు మధ్య చెడుకు సబంధించిన సమాచారపు శక్తిని యాకోబు నాటకీయం చేశాడు. మన కంఠధ్వని భాష మరియు మన దేహము యొక్క భాష, మన శీలము మరియు వ్యక్తిత్వము యొక్క స్థితిని తెలియజేస్తుంది (మత్తయి 15:10-20).

మానవ నాలుక మనలో నీతికి సాధనముగా ఉండుటకు సృష్టింపబడినది, అయితే అది దుష్టత్వమునకు సాధనముగా కూడ వాడబడవచ్చును (రోమా 6:13). రెండు విషయాలలో అది శక్తివంతమైన సాధనం. దానిని "మనం" ఎలా కదిలించాలని నిర్ణయించుకొంటామను దానిపై అది ఆధారపడి ఉంటుంది. ప్రతి క్రైస్తవుడు, అతడు/ఆమె యేసు క్రీస్తు శరీరములోనికి బాప్తిస్మం పొందకముందు, విశ్వాసంతో మరియు మారుమనస్సుతో మనలను "మనం" దేవునికి సమర్పించుకొనుటకు నిర్ణయించుకోవాలి. అతడు/ ఆమె బాప్తిస్మము పొందే పద్ధతి, లేక విశ్వాసులు గల శరీరములో చేర్చబడుపద్ధతి, వారు పాత స్వభావములో మరణించుట ద్వారా పాపక్షమాపణ కొరకు నీళ్ళలో బాప్తిస్మం పొందటం (రోమా 6:3-11; అపొ. కార్య. 2:38, 47). యేసుక్రీస్తు దేవుని జ్ఞానము అనుటకు ఇదొక మార్గం (1 కొరింథీ. 1:30; 6:11).

ఏదైనా ఒక విశేషమైన విషయముపై క్రైస్తవులు వ్యాఖ్యానించ నిర్ణయించుకొన్న ప్పుడు, మనం "వినుటకు వేగిరపడ"వలెనను సలహాను పొందాలి (యాకోబు 1:19). మనము వాస్తవ మరియు ఉద్రేక పరిస్థితులు అర్థం చేసికొనువరకు వినుటకు కావలసినంత సమయము తీసికొన వలసిన అవసరం ఉంది. దీనినే "మనస్సునకు పట్టునట్లు వినుట" అంటారు. మనస్సునకు పట్టునట్లు వినుట మన అలవాటు అయిన చోట, ప్రజలు ఏమి చెబుతున్నారు, మరియు చర్చించ బడుతున్న అంశమును గూర్చి వారెలా అనుభూతి చెందుతున్నారు అను రెండు విషయాలు అర్థం చేసికొనుటకు మనం ప్రయత్నించాలి.

మన మనస్సునకు పట్టునట్లు మనమిన్నదానిని గూర్చి మనం మాట్లాడక ముందు, యాకోబు క్రైస్తవుని "మాటలాడుటకు నిదానించమని" హెచ్చరించాడు. ప్రత్యేకమైన పరిస్థితులలో మనం తెలివిగా సంభాషించుట కొరకు, తన జ్ఞానం ఇమ్మని దేవుని అడగాలి. ఘనులైన నాయకుల మధ్య కూడా పొడిగించబడిన సమయ ములో, మానవ జ్ఞానముతో, లోకములో సమాధానాన్ని సాధించలేక పోయారను వాస్తవాన్ని మనం గ్రహించాము. దేవుని జ్ఞానం సమాధానాన్ని కలిగియుంటామన్న నిశ్చయాన్ని మనకు ఇస్తుంది (యాకోబు 3:17). ఈ పత్రికలో ముందుగా దేవుని జ్ఞానమను అంశము పరిచయం చేయబడినప్పటికి, యాకోబు మూడవ అధ్యాయం చివర భాగములో "పై నుండి వచ్చు జ్ఞానము" మరియు "భూ సంబంధమైన జ్ఞానము" మధ్య తేడాను స్పష్టంగా చూపిస్తున్నాడు. దేవుడు క్రైస్తవులకు తన జ్ఞానమును ఇవ్వజూపుతున్నాడు. అయితే మనము అనుమానము లేకుండ అడగాలి (యాకోబు 1:5-8). మరో విధంగా, మత్తయి 6:22లో యేసు చెప్పినట్లు మన కన్ను తేటగా ఉండాలి. ద్విమనస్కులకు దేవుడు తన జ్ఞానాన్ని ఇవ్వడు. ఇతను స్థిరత్వం లేని వాడు ఎందుకంటె అతడు/ఆమె దేవుని మరియు దేవుని కొరకు డబ్బును సేవించకోరు కొంటారు. దయచేసి "కొండమీద ప్రసంగము" అను నా పుస్తకములో నాలుగవ భాగము" "మత్తయి ఆరవ అధ్యాయమునకు ఉపోద్ఘాతము"ను చూడుము. అది వెబ్‌సైట్‌లో కూడా ఉన్నది. http://www.kingdomofchirst.info

*మీలో జ్ఞానవివేకములు గలవాడెవడు? వాడు జ్ఞానముతో కూడిన సాత్వికముగలవాడై, తన యోగ్యప్రవర్తన వలన తన క్రియలను కనుపరచవలెను* — *యాకోబు 3:13*

మనం చేసే క్రియల ద్వారా క్రైస్తవులమైన మనం మన విశ్వాసాన్ని చూపుతాము. ఈ క్రియల ద్వారానే క్రైస్తవులు దేవుని జ్ఞానాన్ని చూపుతారు. ఇలా ఎందుకు జరుగుతుంది? ఎందుకంటె, తన కుమారుడైన, యేసుక్రీస్తు బయలుపరచిన దేవుని జ్ఞానమునందు మన విశ్వాసము వేళ్ళూనుకొన్నది కాబట్టి. "విశ్వసించితిని గనుక మాట లాడితిని" 2 కొరింథీ. 4:13 అని పౌలు చెప్పినప్పుడు అతడు కీర్తనను దృష్టాంతముగా చెప్పాడు. ఆరోగ్యకరమైన ప్రజలందరు దేనియందో ఒక దానియందు విశ్వా సము కలిగియుంటారు. వారు విలువైనదనుకొన్న జ్ఞానానికి వారు అంటిపెట్టుకొని యుంటారు. మన విశ్వాసము యొక్క దృష్టి మరియు మన జ్ఞానము యొక్క లక్షణము మన నాలుక ద్వారా తెలియజేయబడుతుంది. "ఎవడైనను మాటయందు తప్పని యెడల వాడు లోపములేనివాడు" 3:2. యాకోబు "ఎడైనను మాటయందు తప్పని వానికి," "లోపములేనివాడు" అనే బహుమానం ఇస్తున్నాడు. ఈ బహుమానముతో మనము "మన సర్వశరీరాన్ని అదుపులో ఉంచుకొన సాధ్య

మవుతుంది. ఈ విషయం వద్దనే యాకోబు 3:3-8లో భయంకరమైన, శక్తివంతమైన మన నాలుకను పరిచయం చేస్తున్నాడు. అతడుంచిన సందర్భములోనే ఆ వాక్య భాగమును మనం చదవాలి.

దేవుని జ్ఞానము చొప్పున యేసుక్రీస్తు మానవ శరీరపు జీవితము జీవించాడు. మానవ జ్ఞానము నాధారము చేసికొని సాతాను ఆయనకు బహుమానాలు ఇవ్వ జూపినప్పుడు, యేసు "అని వ్రాయబడియున్నది" అను మాటతో ఎదుర్కొన్నాడు (మత్తయి 4:4). ఆయన చెప్పిన వాటిలో యేసు ఎప్పుడూ తప్పు చేయలేదు మరియు ఆయన దేహాన్ని అదుపులో పెట్టుకొన సామర్థ్యం కలిగిఉన్నాడు. "క్రీస్తు దేవుని శక్తియు దేవుని జ్ఞానమునైయున్నాడు" 1 కొరింథీ. 1:24. మానవరూపం ఎత్తిన వారిలో ఆయన ఒక్కడు మాత్రమే "సంపూర్ణ మానవుడు." యేసు మాఱు సహోదరుడైన యాకోబు, మానవజాతి మంచి, చెడులు ఎరిగిన తరువాత, ఆదామునందు యేసు ఒక్కడే "నాలుకను సాధుచేయగలిగాడని" చెప్పాడు (ఆది. 3:22; యాకోబు 3:8).

"పై నుండి వచ్చు జ్ఞానము" యొక్క సలహా, "కోపపడుటకు నిదానించుము" అను మాటను **ఎవరూ ఆశ్చర్యపడకుండునట్లు,** వినుట, మాట్లాడుటలో కలిపివేసినది. "మనిషి యొక్క కోపము" మరియు శక్తివంతమైన సమాచారమునకు దాని సంబంధము యాకోబు 3:3-8లో తేటపరచబడిన అంశము అవ్వవచ్చును. "నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు" యాకోబు 1:20. ఈ అంశము మరియు తరువాతిఅధ్యాయములలో చర్చించిన అనేక విషయాలు కూడ మొదటి అధ్యాయములో పరిచయం చేయబడినవి. ఈ పాఠములో మన మర్థం చేసికొనుటకు ప్రయత్నించేదేమంటే, ప్రజలకు సమాచారం పంపు మన సాధనం (నాలుక) ఎలా "నరకము చేత చిచ్చుపెట్టబడును" (3:6) అని తెలిసికొంటాము.

**బి. మాట ధ్యానము:**

1. 1. వ. వచనము.
   - ఎ. ఇంగ్లీషు మాటలైన teacher (NIV), and master (KJV) "dida skalos" అను గ్రీకు మాట ద్వారా తర్జుమా చేయబడినవి. దాని అర్థం, దేవుని జ్ఞానమును "క్రిందికి తెచ్చు" జ్ఞానం కలిగినవాడు ఆధునిక చదువరులకు మంచి తర్జుమా teacher, master అనేది టీచరునకు ఒకవేళ పాత బ్రిటీషు అర్థాన్ని ఇవ్వ వచ్చును. ఈ మాట మత్తయి 23:8; 1 కొరింథీ. 12:28, 29; హెబ్రీ. 5:12లో కనుగొనబడుతుంది.
   - బి. Judged (NIV), condemnation (KJV) "krima" అను గ్రీకు మాట నుండి తర్జుమాచేయబడినవి. అది తీర్పు తీర్చబడిన ఫలితాన్ని తెలియజేస్తుంది. పౌలు రోమా 2:2, 3లో వాడినట్లే, యాకోబు వాడాడు-మానవజాతికి దేవుని తీర్పు.
2. 2. వ. వచనము.
   - ఎ. Perfect గ్రీకు "teleios" గమ్యనమునకు లేక చివరకు చేరుట. ఈ మాట యాకోబు 1:4లో రెండు సార్లు వాడబడినది.
   - బి. Stumble గ్రీకు "oupatie" సంపూర్ణ మానవుడు తొట్రిల్లడు యాకోబు వీటిని నైతిక అర్థంలో వాడాడు (2:10).
3. 6. వ. వచనము. hell గ్రీకు "gehenna" దుష్టమనుష్యుల మరియు ఇతరుల చివరి నివాసము. 6. వ. వచనములో నరకము చీకటి శక్తిగా తెలియ జేయబడుతుంది. (మత్తయి 18:8చూడు).
4. 8. వ. వచనము. evil గ్రీకు "kakos" శీలములో దుష్టత్వము "kakos, kalos" కు వ్యతిరేకము (kalos= మంచి శీలము) (రోమా 7:21 చూడు).

**సి. పాఠము:**

యాకోబు తన పత్రికలో స్వేచ్ఛగా పరిచయం చేసిన అంశములను గూర్చి "గ్రహీతలకు ఏమి తెలుసో అది మనకు తెలిసియుండాలని" మనం జ్ఞాపకం చేయ బద్ధాము. చాలా సందర్భాలలో ఆయన వారికి కొన్ని అంశములకు తక్కువ వివరణ ఇచ్చాడు లేక అసలు ఇవ్వలేదు. దయచేసి, "యాకోబు పత్రిక చదువుట" అను ఉపోద్ఘాత పాఠమును పునర్విమర్శచేయండి. అతడు గొప్ప వివరణలోనికి వెళ్ళిన ఈ అంశాన్ని సరిగా చదువుట కొరకు మనం తెలిసికొనవలసిన అంశాలను గమనించి అర్థం చేసికొనవలెను. నాలుక యొక్క శక్తిని గూర్చి గ్రహీతలకు తెలియలేదనో లేక వారు మరచిపోయారనో అతడనుకున్నాడు. బహుశా, "అన్ని జాతులలోనికి చెదరిపోయిన పండ్రెండు గోత్రములు," అనగా సంఘము, అక్రమమైన విధానంలో సమాచారాన్ని ఇచ్చి పుచ్చు కొంటు ఉండి ఉండవచ్చును. కొందరు తొట్రిల్లియుండవచ్చును. ఏమి జరుగుతుందో వారు ఎరుగక పోయి ఉండవచ్చును. అందుకే, అతడు ఈ గ్రంథాన్ని అనేక అలంకారిక ప్రశ్నలతో ముగించాడు. కాబట్టి, వారు ఏమి బోధింపబడ్డారో-వారేమి అభ్యసిస్తున్నారో వాటి మీద వారు ప్రతిస్పందించి, ధ్యానించునట్లు చేయుటకుగాను, ఈ పత్రికలోని ఈ భాగము యొక్క ఉద్దేశము. వారి ఆత్మ విమర్శ కొరకు ఇది సమర్పించబడినది.

మన మనస్సులో ఉంచుకొనవలసిన మరొక బైబిలు వ్యాఖ్యాన సూత్రం "గ్రంథ కర్త యొక్క శైలి." అతడు తన పత్రిక ద్వారా అసలు గ్రహీతలను నడిపిస్తున్న, అతని "ఆలోచన సరళి" తో మనము అడుగులు కదపాలి. ఈ ప్రత్యేక పత్రికతో అది కష్టముగా కనిపించవచ్చును. యాకోబు ఏవో కొన్ని గమనికలు సేకరించి దేవుని ప్రజలైన వివిధ సంఘాలకు వాటిని పంపినట్లు కనిపిస్తుందని కొందరు చెప్పవచ్చును; అయినప్పటికి, ఇది సత్యమని మనమనుకొనరాదు. గ్రహీతల యొక్క

పత్రిక అవగాహనకు గ్రంథకర్తతో ఆలోచన నుండి ఆలోచనకు కదలుట ప్రాముఖ్యము మరియు ఆవశ్యకము. మన గ్రంథం ముందుచూపుతున్న ఆలోచనలలో, క్రైస్తవ క్రియలలో తెలియజేయబడిన విశ్వాసమును గూర్చి యాకోబు ఏమి చెప్పాడో మనం గమనించాలి. ఈ చర్చలో అతడు అలంకారికి ప్రశ్నలను కూడ జొప్పించాడు. వారి "విశ్వాస పరీక్ష"ను గూర్చి గ్రహీతలు వారిని వారు పరీక్షించు కోవాలని అతడు ఆలోచించినట్లు అది సూచిస్తుంది. నాలుక ద్వారా సమాచారము పంపుట నుండి జ్ఞానము యొక్క అంశమునకు యాకోబు కదలటం మనం గమనిస్తున్నాము.

సామాన్యముగా సంఘసభ్యులు ఇది మా విశ్వాసమని వారు తెలియజేసినట్లు వారు క్రియలు చేయకపోయినట్లయితే, వారు సమాచారము ఇచ్చి పుచుకొను పరిధిలో, బోధతో మరియు దేవుని స్తుతించుటతో వారికి సమస్య ఉండి ఉండవచ్చును, అది హేతువుకు నిలువవచ్చును. సాతాను యొక్క జ్ఞానమును ఉపయోగించు "నాలుక సమస్య" మరి చిక్కైనదిగా ఉంటుంది. దయచేసి ఈ మూడు అంశాలు మొదటి అధ్యాయములో పరిచయం చేయబడినవని గమనించుము. కాబట్టి, పత్రిక వ్రాయుటలో ఉద్దేశాన్ని పొందుటకొరకు, ఈ పత్రికలో యాకోబు మూల వస్తువుల నిర్మాణం చేశాడని మనం నమ్ముదాము.

సాహిత్యపరమైన విశ్లేషణలో మనమిలా అడుగుతాము: "ఈ పత్రికలో మనము చదువుతన్న పరిచ్ఛేదము (paragraph) లేక ఆలోచన, రచయిత లక్ష్యాన్ని పొందుటలో ఎలా సహాయపడు తుంది?" ఈ పత్రిక వ్రాయుటకు గ్రంథకర్త యొక్క కారణాన్ని మనం నిర్ధారణ **చేయలేకపోయినట్లయితే,** గ్రంథకర్త గ్రహీతలకు ఏమి చెప్పాడో అర్థం చేసికొనే స్థితిలో మనముండము. పత్రికలో దేవుడు మనకేమి చెబుతున్నాడో మనం తెలిసికొనక మునుపు, రచయిత అసలు గ్రహీతలకు ఏమి చెబు తున్నాడో మనం మొదట నిర్ధారించాలి. ఈ పత్రికను యాకోబు ఎందుకు వ్రాశాడు? అని మనం అడగాలి. పత్రిక యొక్క మన ధ్యానములో కొన్ని సందర్భాలలో, పత్రిక ఎందుకు వ్రాయబడినది మరియు అతని లక్ష్యాన్ని పొందుటకు అతడేమి చెప్పాడో అని మనం ఆలోచించవలసిన అవసరం ఉంది.

"క్రొత్త దనం క్రమేణ తప్పిపోయిన తరువాత," క్రైస్తవుల జీవితాలను ప్రభావితం చేసే కొన్ని సామాన్య సమస్యలను యాకోబు సంబోధిస్తూ వ్రాసినట్లు కనిపిస్తుంది. మనం కొట్టుకొనిపోవుట ప్రారంభించవచ్చును (హెబ్రీ 2:1). లేక మనము బోధకులుగా ఉండవలసినవారమైయుండగా, మనకు బోధించుటకు మనకింకా ఒకరు అవసరమై యుంటుంది (హెబ్రీ. 5:11-6:3). హెబ్రీయులకు వ్రాసిన పత్రిక గ్రహీతలు మొదట వెలిగింపబడిన తరువాత, వారు వారి శ్రమలలో సంతోషించారు. పత్రిక వ్రాయబడే సమయానికి వారికి ఓర్పు అవసరమైయున్నది (హెబ్రీ. 10:32-39 చూడు). యాకోబు పత్రిక అందుకొన్న క్రైస్తవులు హెబ్రీ పత్రిక అందుకొన్న ప్రజలే అయిఉంటారు, లేక ఒక వేళ అదే సాధారణ స్థితిలో ఉండినవారై ఉంటారు. క్రైస్తవులు నిజంగా, ఆరోగ్యకర మైన విశ్వాస పరీక్ష ద్వారా పుట్టిన ఓర్పు అవసరమైయున్నారు.

ఈ పాఠమునకు సంబంధించిన వాక్యభాగమును సరిగా చదువుటకొరకు, ఈ వాక్య భాగములో యాకోబు పరిచయం చేసిన అనేక అంశాలను గూర్చి మనకు తెలుసని రూఢిపరచుకొన వలసిన అవసరం ఉంది. క్రిందివ్వబడినవి యాకోబు తెలియ జేసిన కొన్ని అంశాలు, అయితే అతడు వాటి గురించి వివరముగా తెలుపలేదు.

1. **బోధకులు:** క్రీస్తు శరీరములోని సభ్యులు కొందరు బోధకులుగా పనిచేసినట్లు వారికి తెలుసు (రోమా 12:4-8). యేసు మన మాదిరి మరియు సంపూర్ణమైన- బోధకుడు ఎందుకంటె, భూమిమీద ఉండగా "ఆదామునందు" ఆయన సంపూర్ణ మానవుడు. యేసు క్రీస్తు తప్ప ఎవరూ సంపూర్ణ మానవులు కారు; కాబట్టి యేసు ఒక్కడు మాత్రమే "ఆ బోధకుడు" (the teacher)గా గుర్తింపబడ్డాడు (మత్తయి 23:8). పరిపక్వత చెందిన క్రైస్తవులు "బోధకులు" కావాలని సలహా ఇవ్వబడ్డారు. సంఘములో ఇతర సభ్యులకన్న ఒక సభ్యుడు పరిశుద్ధతలో ఎక్కువ అని సూచించు భాష పాతాళము యొక్క జ్ఞానము. "ఒకడు బోధించిన యెడల దేవోక్తులను బోధించునట్లు బోధింపవలెను" 1 పేతురు 4:11 అని పేతురు సలహా ఇచ్చినాడు. దేవుని యొక్క ఈ మాటలు విద్యార్థుల యొక్క మానసిక మరియు ఆత్మీయ స్థితిపై సంభాషించ వలసిన అసవరం ఉంది. "బోధించుట" అను మాటకు అర్థం ఇదే. ఈ క్షేత్రములోయేసు నాయకుడు/ప్రభువు. బోధకులు విద్యార్థులకు దేవుని వాక్యాన్ని బోధిస్తారు. దీని అర్థం, ప్రజలు ఎలా నేర్చుకుంటారో మనం అర్థం చేసికోవలసిన అవసరం ఉంది. బోధకులు వారి కొరకు కాక, యేసు క్రీస్తు కొరకు శిష్యులను తయారు చేయుటకు బోధిస్తారు (1 కొరింథీ. 2:4, 5).
2. **విద్యార్థులు:** ఏ విద్యార్థులకైతే క్రైస్తవ బోధకులు "దేవుని వాక్యమును" బోధిస్తున్నారో వారి ఆత్మలన్నీ దేవుని యొద్ద నుండి వచ్చినవి (హెబ్రీ. 12:9). రూపింపబడుట ద్వారా వారు దేవుని పోలికలో ఉన్నారు; కాబట్టి, దేవుని వాక్యము "జ్యోతిర్మయుడగు తండ్రి యొద్ద" నుండి వచ్చు శ్రేష్టమైన మరియు సంపూర్ణమైన వరము (యాకోబు 1:17). గ్రహీతలు బాగుంది అనుకోవటానికో, లేక వారి "దురద చెవులను" (2తిమోతి 4:3, 4) సమాధానపరచటానికో యాకోబు ఈ మాట చెప్పలేదు. మానవుని దేవుడు తయారు చేసిన విధానానికి దేవుని వాక్యము తగినట్లుగా ఉంటుంది; కాబట్టి, మానవులు అతని/ ఆమె జీవితాలను వాక్యానికి తగినట్టుగా జీవించాలి. ఇది మనస్సులో నాటే ప్రక్రియ. అందుకనే యాకోబు "లోపల నాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి" 1:21 అన్నాడు. దేవుడు మానవులను ఏవిధముగా అవ్వాలని రూపించాడో ఆ గుణలక్షణాలను అభివృద్ధి

చేసికొనుటలో తప్పిపోవుట నుండి అదిప్పుడు మనలను రక్షిస్తుంది. అది క్రైస్తవులను తీర్పు దినాన రక్షిస్తుంది (యాకోబు 2:12, 13). మనము క్రీస్తు స్వరూపమునకు మార్చబడాలి; కాబట్టి, ఆయన యందలి మన విశ్వాసమునకు విధేయత చూపుట ద్వారా కలిగిన క్రియలను నెరవేరుస్తాము. ఆయన జీవితము మన జీవితాలను వెలిగించే జీవనియమమని నమ్ముట మన విశ్వాసం. ఆయన మన ప్రాయచిత్తార్థబలి, అది మనకు దేవునితో సమాధానమును ఇస్తుంది (యోహాను 14:6; రోమా 3:21-26; 5:1). ఇదంతా క్రొత్త నిబంధనలో చేరి ఉంది (హెబ్రీ. 10:16, 17).

క్రొత్త నిబంధనను మనం తిరస్కరించుటకు, నమ్రతతో అంగీకరించుటకు కోరుకొనే అవకాశం ఉంది; లేకపోతే, అది కుమారత్వ ప్రణాళిక కానేరదు. అది క్రైస్తవులను రక్షిస్తుంది ఎందుకంటె, దేవుని యొద్దనుండి వచ్చిన ఆత్మలు దేవుని పోలికలోనికి ఎలా అభివృద్ధి చెందుతాయో అది మనకు వివరిస్తుంది. దేవుని మాటలు మనకు "పరలోక వెలుగులు," అవి పై నుండి వచ్చు జ్ఞానము (3:13, 17, 18). మనము ఎందుకు, ఎలా సృజింపబడ్డామనుటను గూర్చి అవి మనలను వెలిగిస్తాయి. దేవుని నూతన నిబంధన యొక్క జీవనియమమును చూపుటకు సంపూర్ణ మానవుడైన యేసు పరలోకమునుండి దిగివచ్చాడు. (దయచేసి యోహాను 1:1-18 చదవండి). భౌతిక మరణం నుండి మన దేహాలను దేవుని ప్రకృతి నియమము ఎలా కాపాడు తుందో, అలాగే జీవనియమము మన ఆత్మలను రక్షిస్తుంది. మన శరీరాలను సృజించుటలో దేవుడు ఉపయోగించిన ప్రకృతి నియమమును, మనం నమ్మినా నమ్మక పోయినా మన వైద్యుడు అర్థం చేసికొన్నాడు. మన తండ్రియైన దేవుడు; మన ప్రభువైన యేసుక్రీస్తు మరియు పరిశుద్ధాత్మ వీరందరికి, దేవుని ద్వారా మన ఆత్మలు ఎలా రూపొందించబడినవో తెలుసని క్రైస్తవుల విశ్వాసము. క్రీస్తునందు దేవుని కుమారులు, కుమార్తెలుగా మనము అభివృద్ధి చెందుటకు మనకు సహాయం చేయుటకు వారందరూ క్రైస్తవులతో పనిచేస్తారు (2 కొరింథీ. 6:18; 13:14). అయినప్పటికి, పరిశుద్ధాత్మ మనలో నివసించుట ద్వారా మనం పరిశుద్ధ పరచబడుటలో మనతో పనిచేస్తాడు మరియు యాకోబు లాంటి క్రైస్తవులను వ్రాయుటకు ప్రేరేపించుట ద్వారా కూడ ఆయన మనతో పనిచేస్తాడు (రోమా 8:5-17; 2 థెస్స. 2:14).

3. **సందర్భము:** పైన చెప్పిన సందర్భములో ఈ పాఠము కొరకైన వాక్యభాగము ఎలా నిర్వహించబడినదో మనం స్పష్టముగా అర్థం చేసికొనవచ్చును. పై విషయములయందు విశ్వాసము కలిగిన "బోధకుని నోట"నుండి వచ్చు సంభాషణను అతని/ఆమె విద్యార్థులైన ఇతర క్రీస్తు శిష్యులకు కలుపుట కష్టమైన పనికాదు. నూతన నిబంధన నందున్న వారి విశ్వాసము దేవుని నుండి వచ్చిన ఆత్మలైన వారి విద్యార్థులకు దేవుని వాక్యము బోధించుటకు వారిని ప్రోత్సహిస్తుంది. అపొస్తలుడైన పౌలు తన శరీరమును ఆదుపులో ఉంచుకొనుటకు ఎలా ఇష్టపడ్డాడో (1 కొరింథీ. 9:26, 27) అలా వారి దేహాలను అదుపులో ఉంచుకొనుటకు వారు కష్టపడాలి. బోధకుడు దేవునివాక్యమును ఎరిగియుండాలి. వారు అర్హమైనవారుగా ఉండాలి. క్రైస్తవ బోధకుల అర్హత, దేవునివాక్యము నుండి వస్తుంది, దేవుని జ్ఞానమునకు అన్వయించుటలో అది సత్యము (2 కొరింథీ. 3:5). వారు న్యాయబుద్ధి కలిగిఉండాలి. వారు దేవుని యొద్ద నుండి కలుగు "పవిత్రతలో మరియు నిష్కాపట్యములో" విద్యార్థులకు సంబంధం కలిగి యుండాలి (2 కొరింథీ. 1:12). సంఘములో వారే జ్ఞానులు (యాకోబు 3:13). ఇది స్త్రీ, పురుష బోధకులిద్దరికి చెందుతుంది (తీతు. 2:1-5).

4. మరొక ప్రక్క, ఈ బోధకుడు తన నోటికి కళ్ళెము పెట్టుకొనక, తన దేహమును అదుపులో ఉంచుకొనకపోయినట్లయితే, చెడు సంగతులు జరగటం ప్రారంభమవుతుంది (రోమా 12:9, 21; 16:19). యాకోబు 3:3-6ను అర్థం చేసికొనుటకు, యాకోబు 1:3-15 యొక్క అవలోకనం ప్రారంభించవలసిన స్థానమై ఉంటుంది. దేవుని వాక్యమునకు బోధకుడు కావాలని కోరుకొనిన క్రైస్తవుడు, అదే సమయములో తన శరీరాశలను నెరవేర్చుకొనుటకు అవకాశాలను కల్పించు కొనుటలో విడువక ఉన్నట్లయితే, అతడు లోతైన శ్రమలో ఇరుక్కుంటాడు. సంఘ సభ్యుల నుండి వారికి ఆత్మీయ సహాయం అవసరం (యాకోబు 5:19, 20). వారు మారు మనస్సునకు తేబడవలసిన అవసరం ఉంది.

అయినప్పటికి, వారి సంగతి హెబ్రీ. 6:4-6లో వివరించబడినట్లు ఉన్నట్లయితే, మరియు వారు బోధించుట కొనిసాగిస్తున్నట్లయితే, యాకోబు ఏమి ఏర్పాటు చేశాడో మనం స్పష్టముగా అర్థం చేసికొనవచ్చును. వారి దురాశలకు అవకాశాలను కల్పించుకొని, మేమింకా దేవుని వాక్యమునకు బోధకులమే అని పట్టుబట్టిన, బోధకుల ఉదాహరణను యూదా మనకు ఇచ్చి యుండవచ్చును. పేతురు తన రెండవ పత్రిక 2:1 నుండి యూదా చెప్పిన దానినే అనుసరించి ఉంటాడు. వారి మనస్సులలో, హృదయములలో, మరియు మనస్సాక్షులలో ఏమి జరిగిందో దాని క్షీణ దశను అతని సామెత వివరిస్తుంది. అది వారి "ఆత్మ" (self) కుసంభ వించినది (2 పేతురు 2:22). వారి మాటలతో ఒక విధముగా వారు నిజంగా ఏమైయున్నారో దానిని రక్షించుకొనుటకో లేక దాయుటకో ప్రయత్నిస్తారు. వారు గిన్నె వెలుపల శుద్ధి చేస్తారు కాని వారి మనస్సాక్షి అజితేంద్రియముతో నిండి ఉంటుంది లేక వారు వాత వేయబడి ఉంటారు (తీతు. 1:15, 16; 1 తిమోతి 4:1, 2). వారి శరీర భాగాలలో లోకము యొక్క దుష్టత్వముగా, వారి నాలుకలు అగ్ని అవుతున్నాయి. అది సర్వ శరీరమునకు మాలిన్యము కలుగజేయుచు, ప్రకృతి చక్రమునకు చిచ్చుపెట్టును. వారి బోధలు కూడ నరకాగ్నిలో దహించబడతాయి. ఇది యాకోబు 3:6 యొక్క స్పష్టమైన అర్థము. అదే నాలుకతో వారు దేవుని స్తుతిస్తారు మనుష్యులను శపిస్తారు. వారి సహవాసం నుండి వీరిని తొలగించు

బాధ్యత సంఘానిది; అయినప్పటికి, చాలా సందర్భాలలో ఇది జరుగదు (1 కొరింథీ. 5:5; రోమా 16:17, 18).

బోధలు చేయుటలో బైబిలు నుండి దృష్టాంతాలు చెప్పుట ద్వారా కొంత మంది శక్తివంతమైన, నైపుణ్యముగల ప్రసంగీకులు ప్రపంచ ప్రఖ్యాతి చెందారు. మనం గమనిస్తున్నట్లుగా, అలాంటి వారిలో చాలా మంది వారి లైంగిక దురాశలోనో, ధన మోసంలోనో పట్టబడ్డారు. ఇంకా ప్రజలు దేవుని గూర్చి వినుటకు అలాంటి వారినే వెంబడిస్తూ ఉంటారు. మన ప్రభువు "పర లోకపు అగ్నితో నింపిన" బోధ కులకంటె, సాతాను "నరకములో దహించు" బోధకులు ఎక్కువ మంది ఉండి ఉంటారు.

## చర్చ కోసం ప్రశ్నలు:

1. గ్రహీతలకు సంబంధించి, గ్రంథకర్త తనకుతాను చెప్పుకొనిన పాత్రను పేర్కొనుము వ.1.
2. లాంచనమైన బైబిలు తరగతికి బయట, బోధకుని యొక్క పాత్రలో క్రైస్తవుడు అతడు/ఆమె ఎంతవరకు తనను "తాను" (self) కనుగొంటారు?
3. "బోధకులమైన మనము మరి కఠినమైన తీర్పు పొందుదుము" అను యాకోబు మాట, మత్తయి 25:14-30 మరియు లూకా 19:11-27లో యేసు ఉపమానాల ధ్యానం ద్వారా ఎలా అర్థం చేసికొనవచ్చునో వివరించుము.
4. బోధకుల యొక్క ముఖ్యమైన పని "అతడు/ఆమె ఏమి చెబుతారో" దానిలో కనుగొనబడు తుంది. రెండవ వచనములో ఉన్న సంగతి మొదటి వచనములో ఉన్న బోధకునకు సంబంధిం చినది అనుకొంటె, దేనిపై ఆధారపడి బోధకుడు "నోటికి కళ్ళెం" పెట్టు కోవాలి?
5. 1:2-4 యొక్క మన ధ్యానం నుండి, సంపూర్ణ మనిషి అంటే ఏమిటి?
6. సంఘములో ఎంత మంది సంపూర్ణ వ్యక్తులు కనుగొనబడతారని యాకోబు ఆలోచించాడు?
7. మూడు నుండి ఆరు వచనాలలో యాకోబు సాదృశ్యములో కళ్ళెము, చుక్కాని మరియు కొంచెము నిప్పు ఏమి తెలియజేస్తున్నాయి?
8. నాలుకకు యాకోబు మొదట ఆపాదించిన బలహీనత ఏమిటి? ఈ బలహీనత యొక్క ఒక ఉదాహరణను 5.వ. వచనం చర్య నుండి ఇవ్వండి.
9. ఏ ఆధారము నుండి "సాధు చేయబడని" నాలుక ప్రేరణ పొందుతుంది? 6.వ.
10. "మనలను" (self) మన సమాచారము ఇచ్చి పుచ్చుకొను క్రమము ఎలా మలిన పరుస్తుందో వివరించండి. 6. వ.
11. యాకోబు ప్రకారము మన నాలుకలను సాధుచేయడం మరియు స్వాధీనంలో ఉంచుకొను ప్రయత్నాలలో తప్పిపోవుటకు నిర్ణయింపబడ్డాము కాబట్టి, క్రైస్తవులు మన నోరు మూసుకొని యుండాలి, లేక నాలుక ఉపయోగకరమైన సాధనము గుటకు మార్గముందేమో చూడాలి.
12. మన సమాచారపు అలవాట్ల యొక్క నాణ్యతకు సంబంధించి యాకోబు 3:9-11ను దయచేసి వివరించండి.